
శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

దేదీప్యమానం.. దీపోత్సవం


మహిళా భక్తులకు పసుపుకుంకుమ అందజేస్తున్న మంత్రి కొండా సురేఖ

- కార్తీక మొదటి సోమవారం.. కీసరగుట్టకు పోటెత్తిన భక్తులు
- ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు

కీసర/వికారాబాద్, నవంబరు 4: కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ఆవరణలో మహిళలు కార్తీక దీపాలను వెలిగించి రామలింగేశ్వరుడిని వేడుకున్నారు. కీసరగుట్టలో దీపోత్సవం దేదీప్యమానంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమ, గాజులు, బ్లౌజ్‌పీస్‌లతో కూడిన కిట్‌కు మహిళా భక్తులకు అందజేశారు. అంతకు ముందు మంత్రి గర్భాలయంలోని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా కీసరగుట్టలో భక్తులు ఉదయం 5 గంటల నుంచే స్వామి దర్శించుకునేందుకు తరలివచ్చారు. శివలింగాలకు అభిషేకాలు నిర్వహించారు. వికారాబాద్ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చనలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆయల ఆవరణలో, పుష్కరిణీ వద్ద కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.


బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో భక్తుల పూజలు

సంగీతమే జీవనయానం

కావ్య, కవిత్వ, నాట్యకళ రంగాల్లో దిట్ట

- నందినాటక ప్రదర్శనల్లోనూ అగ్రస్థానం
- 49 ఏళ్లుగా వాటితోనే జీవన ప్రయాణం
- సుమారు 2వేల మందికి పైగా శిష్యులు
- వరకవుల నరసింహరాజు ప్రస్థానంపై ప్రత్యేక కథనం

5



సంగీతమే ఆయన జీవనయానం. కావ్య, నాట్యకళ, కవిత్వంలో దిట్ట. ఎక్కడో పుట్టి వందల గ్రామాలు సంచరిస్తూ తన దగ్గర ఉన్న కళను అనేక మంది శిష్యులకు పంచారు. సుమారుగా ఆయనకు రెండు వేల మంది శిష్యులున్నారంటే అతిశయోక్తి కాదు. ఆయన చివరకు పరిగి మండలంలో స్థిరపడ్డారు. ఇప్పటివరకు 14 నాటకాలు, ఆరు కావ్యాలను రచించారు. నంది నాటకాల్లోనూ సత్తా చాటిన 'వరకవుల నరసింహరాజు' కళారూపాలపై ప్రత్యేక కథనం.

ఇంజినీరింగ్ విద్య కలేనా?



జిల్లాలో ఇంజనీరింగ్ కాలేజీలు కరువు

- విద్యార్థులకు తప్పని దూరభారం
- ఇతర జిల్లాలకు వెళ్లలేక డిగ్రీలోనే అడ్మిషన్లు
- ఆందోళనలో స్థానిక విద్యార్థులు, తల్లిదండ్రులు
- ఉమ్మడి జిల్లాలో పదుల సంఖ్యలో కళాశాలలు
- సీఎం, స్పీకర్ చొరవ చూపాలని స్థానికుల డిమాండ్

రాష్ట్ర రాజధానికి అత్యంత సమీపంలో ఉన్న వికారాబాద్ జిల్లా ఇంజినీరింగ్ కళాశాలకు నోచుకోవడం లేదు. ఉమ్మడి జిల్లా పరిధిలో పదుల సంఖ్యలో కళాశాలలున్నా.. జిల్లా పరిధిలో మాత్రం ఒక్కటీ అందుబాటులో లేకపోవడం గమనార్హం. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించినా.. వేరే ప్రాంతాలకు పంపించడం ఇష్టం లేక స్థానికంగా అందుబాటులో ఉన్న డిగ్రీ కోర్సుల్లో చేర్పిస్తున్నారు. ఉపాధి, ఉద్యోగవకాశాలకు మార్గం చూపే ఇంజినీరింగ్ కళాశాల జిల్లాలో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై సీఎం, స్పీకర్ చొరవ చూపాలంటున్నారు.



వికారాబాద్, నవంబరు 4 (ఆంధ్ర జ్యోతి ప్రతినిధి) : ఉమ్మడి జిల్లా పరిధిలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పదుల సంఖ్యలో ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నా.. వికారాబాద్ జిల్లా పరిధిలో మాత్రం ఒక్క ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు కలగానే మారింది. గ్రామీణ ప్రాంతంగా పేరుపడిన వికారాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థులు ఇంజినీరింగ్ చదువుల కోసం రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్‌లోని ఇంజినీరింగ్ కళాశాలలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో చాలా వరకు ప్రైవేట్ హాస్టళ్లలో ఉండి తమ చదువులు కొనసాగిస్తుండగా, మిగిలిన విద్యార్థులు కళాశాల బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారు.

ఆర్థిక భారంగా...

ఇదిలా ఉంటే ఇంజినీరింగ్ చదువులు భారంగా భావించే పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రైవేట్ హాస్టళ్లలో తమ పిల్లలను ఉంచి చదివించడం ఆర్థికంగా భారంగా మారింది. ఇదిలా ఉంటే, కొందరు తల్లిదండ్రులు తమ కూతుళ్ల ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించినా.. వేరే చోటకు పంపించడం ఇష్టం లేక స్థానికంగా అందుబాటులో ఉన్న డిగ్రీ కోర్సుల్లో చేర్పిస్తున్నారు. ఉపాధి, ఉద్యోగవకాశాలకు మార్గం చూపే ఇంజినీరింగ్ కళాశాల వికారాబాద్ జిల్లాలో లేకపోవడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రాంతం నుంచి ఇంతకు ముందు శాసనసభకు, శాసన మండలికి ప్రాతినిధ్యం వహించిన, ప్రస్తుతం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు చొరవ చూపకపోవడమే ప్రధాన కారణమంటూ ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత, కొత్త జిల్లా ఆవిర్భవించాక ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించిన

మిగతా 6వ పేజీలో...

సన్మానం


డీఎంహెచ్‌వోను సన్మానిస్తున్న మెడికల్ అధికారులు

సమష్టిగా పనిచేద్దాం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ

వికారాబాద్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అందరం కలిసి సమష్టిగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేస్తున్న అధికారులు గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రప్రకాశ్ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వోని పూలమాల, శాలువ బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, మురళీ, విజయ్‌కుమార్, చండీశ్వరి, తాజుద్దీన్, రేణుకుమార్ పాల్గొన్నారు.

సమాచారం

7న బీసీ కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ



మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అత్యంత వెనుకబడిన తరగతుల కులాల స్థితి గతులపై ఈనెల 7న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 10నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఉంటుందన్నారు. వెనుకబడిన తరగతుల కులాల స్థితిగతులపై కమిషన్ బృందానికి స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఏమైనా వినతులు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే వారి వాదనలు తెలిపేందుకు వ్యక్తులు గానీ, అసోసియేషన్ల సభ్యులు హాజరు కావాలని తెలిపారు.

ప్రతిభ


వీరేశ్‌ను సన్మానిస్తున్న కడా ప్రత్యేకాధికారి, నాయకులు

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

కొడంగల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో కొడంగల్ జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల విద్యార్థి వీరేశ్ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ విద్యార్థి వీరేశ్‌తో పాటు వ్యాయమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు.

రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- తూకంలో అధిక ధాన్యం తీసుకుంటే చర్యలు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



6

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

'చలో హైదరాబాద్' నేపథ్యంలో ఘటన

- ఎక్కడికక్కడే అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పీఎస్‌లకు తరలింపు.. అనంతరం విడుదల

6





తాండూరు రోడ్లకు మహర్దశ

- డబుల్ కానున్న సింగిల్ రోడ్లు
- బీటీరోడ్లకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- మూడు రహదారుల అభివృద్ధికి రూ.166 కోట్లు

6

విద్యాశాఖలో స్పౌజ్ లొల్లి



తప్పుడు సమాచారంపై విచారణ శూన్యం

- చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు
- డోన్ట్ కేర్ అంటున్న అధికారులు
- కాలయాపనపై ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం

మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖలో స్పౌజ్‌ల బదిలీలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధ్యాయుల స్పౌజ్ బదిలీలకు సంబంధించి కొంత మంది తప్పుడు సమాచారంతో తమకు నచ్చిన చోట్ల ఆప్షన్‌లు ఇచ్చుకోవడం పట్ల ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఉపాధ్యాయ సంఘాల నేతల ఫిర్యాదు మేరకు కమిటీ వేసినా ఫలితం లేకుండా పోయింది. విచారణ జరిపి నివేదిక తెప్పించుకుని చర్యలు తీసుకోకపోవడంపై సంఘాల నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విచారణ ఆధారంగా చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటోనని వారు ప్రశ్నిస్తున్నారు. జూలై నెలలో ప్రభుత్వం స్పౌజ్‌ల బదిలీకి అనుమతినిచ్చింది. నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో ఆప్షన్‌లు పెట్టుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఇతర జిల్లాలతో పాటు మేడ్చల్ జిల్లాలోని ఉపాధ్యాయులు అనేక మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. కానీ కొంత మంది నిబంధనలకు విరుద్ధంగా ఆప్షన్లు పెట్టుకున్నారు. భార్య లేదా భర్త ఉన్న పాఠశాలకు లేదా సమీపంలోని ఏదైనా పాఠశాలకు నిబంధనల ప్రకారం ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. కానీ కొందరు ఉపాధ్యాయులు తమ నివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్న పాఠశాలలకు, హెచ్‌ఆర్‌ఏ ఎక్కువ ఉన్న ప్రాంత పాఠశాలలకు ఆప్షన్లు ఇచ్చుకున్నారు. తమకు నచ్చిన ప్రాంత పాఠశాలలకు బదిలీ చేయించుకున్నారు. దీనితో విద్యాశాఖ అప్రమత్తమై జిల్లాలో 11 మంది ఉపాధ్యాయులపై ఎంఈవోలతో కమిటీ వేసి విచారణ జరిపించింది. విచారణ రిపోర్టును జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. రిపోర్టు ఆధారంగా సదరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న జిల్లా విద్యాశాఖపై ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు స్పౌజ్‌లపై ఇతర జిల్లాల్లో సస్పెన్షన్ చర్యలు తీసుకోగా మేడ్చల్ జిల్లాలో మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. తప్పుడు స్పౌజ్‌లపై చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం డీఈవోలకే పూర్తి అధికారం ఇచ్చింది. అయినప్పటికీ జిల్లాలో తప్పుడు స్పౌజ్‌లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు స్పౌజ్‌లపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడుతామని సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులను అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీవో వాసుచంద్రతో కలిసి 132 దరఖాస్తులను స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్‌లో 59 ఫిర్యాదులు

మేడ్చల్ ప్రతినిధి: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 59 ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డిలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారువినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

విద్యకు సర్కారు ప్రాధాన్యం


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, లాల్‌కృష్ణప్రసాద్

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి,నవంబరు 4(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపును హర్షిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం పరిగిలోని జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల/కళాశాలలో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి మండల కేంద్రంలో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ విద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. పరిగిలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న స్కూళ్లకు విద్యారణ్యపురిలో కొత్త భవనాలను నిర్మించబోతున్నామన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌శాలిని, కార్యదర్శి కె.హణ్మంత్‌ముదిరాజ్, బి.పరుశరాంరెడ్డి, కృష్ణ, ఎస్.రామకృష్ణ, జింకల యాదయ్య, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట్

GLOBAL CINEMAS RELEASE



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ | తాళ్లూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం - కాటేదాన్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి	సెక్లెస్ సత్యం - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జిపీటౌన్ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	పి.పి.పి.ఎల్ - మల్కాజిగిరి	రాఘవేంద్ర - మల్కాజిగిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
బికాస్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
పివిఆర్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ప్రైమ్ మాల్ - సనత్‌నగర్
		దేవోళి - సికింద్రాబాద్

GLOBAL CINEMAS RELEASE



లక్ష్మీకళ సినిప్లెడ్ ఎ/సి - మూసాపేట్

SUCHIN CINEMAS LLP thro NTR Cinemas



ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.05pm

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.25,10.50	సెక్లెస్ సత్యం - కవాడిగూడ 12.15,3.40,7.05
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,11.15
గలేరియా - పంజాగుట్ట 7.25,10.50	సినీప్లెక్స్ - ఉప్పల్ 4.40,7.40
బికాస్ - హైటెక్‌సిటీ 7.50pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,7.25
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.25pm	ఎంజిఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 7.40pm
పివిఆర్ - ముసారాంబాగ్ 10.45pm	సినిమాస్ - చందానగర్ 1.35pm
ప్రిజమ్ మాల్ - గచ్చిబౌలి 4.15pm	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 1.00pm
అట్రియమ్ - గచ్చిబౌలి 9.50,7.45	లక్ష్మీకళ - మూసాపేట్ 2.40pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.25pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,4.00


GLOBAL CINEMAS RELEASE

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



PARAM JYOTHI FILMS

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్

NTR CINEMAS

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



MYTHRI MOVIE MAKERS LLP

UNANIMOUS DIWALI BLOCKBUSTER



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30	శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,5.30,8.10,11.00	సెక్లెస్ సత్యం - కవాడిగూడ 9.00,10.00,1.15,4.30,7.45,10.30,11.00	సినిమాస్ - బాలానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 10.05,1.05,4.10,7.15,7.30,10.20	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.50,1.05,4.20,7.35,10.50	సినిమాస్ - చందానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.30,12.45,4.00,7.15,10.30	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	జిపీటౌన్ - మియాపూర్ 10.00,1.10,7.50,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.30,10.15,12.45,4.00,7.15,7.55,10.30,11.15	పి.పి.పి.ఎల్ - మల్కాజిగిరి	రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.00,1.10,7.50,11.00

DIWALI BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి	రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్	తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	విమల్ 70 - బాలానగర్	సాయిపూజ 70 - సూరారం
		లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినిప్లెడ్ ఎ/సి - మూసాపేట్

ONE MEDIA thro GANESH BHARI 9296509333

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



ANWIKA ARTS - 9246547212

ఈనెల 08న బ్రహ్మాండమైన విడుదల



'నేను ఏ తప్పూ చేయలేదు'



శంషాబాద్ రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): తనను పెళ్లి చేసుకుంటానని, రెండు కోట్ల రూపాయలు డిమాండ్ చేశాడని కొన్ని రోజుల క్రితం యూట్యూబర్ హర్షసాయిపై ఓ యువతి నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం విదితమే. అయితే ఇన్నిరోజులు దుబాయ్‌లో ఉన్న హర్షసాయి సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాడు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ 'నేను ఎలాంటి తప్పు చేయలేదు, కేసు పెట్టిన యువతి ఎవరో నాకు తెలియదు. ఎందుకు కేసు పెట్టిందో అర్థం కావడం లేదు. ఎలాంటి తప్పు చేయలేదు కాబట్టి నాకు కోర్టు బెయిల్ ఇచ్చింది. నేను తీసిన సినిమాకు వాళ్లు కాపీరైట్స్ అడిగారు. నేను ఎవరినీ డబ్బు డిమాండ్ చేయలేదు. నా ఎదుగుదలను చూసి ఓర్వలేక కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని' మండిపడ్డారు. అనంతరం హర్షసాయి నగరానికి వెళ్లారు.

ఇష్టానుసారంగా సర్వే విధుల కేటాయింపు

వికారాబాద్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సమగ్ర కుటుంబ సర్వే విధుల కేటాయింపుల్లో మునిసిపల్, మండల స్థాయి అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కడియాల చంద్రశేఖర్, దోమ అమర్‌నాథ్ ఆరోపించారు. ఉద్యోగ విరమణకు దగ్గరలో ఉన్న ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలకు ఇన్యుమరేటర్లుగా విధులు కేటాయించి వారిపైన ఐకేపీ సిబ్బందిని సూపర్‌వైజర్లుగా నియమించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు వయోభారం సమస్య కారణంగా ఇంటింటికీ వెళ్లి సర్వే చేసే పరిస్థితుల్లో లేరన్నారు. పాఠశాల విధులు నిర్వహించే గ్రామంలోనే ఎన్యుమరేషన్ విధులు కేటాయిస్తే ఉదయం వేళలో తరగతుల నిర్వహణ సక్రమంగా కొనసాగి.. మధ్యాహ్నం సర్వే సమాచార సేకరణ ప్రక్రియ సజావుగా జరుగుతుందని తెలిపారు. సర్వేకు తాము వ్యతిరేకం కాదని, అయితే ఉపాధ్యాయులు పాఠశాల విధులు నిర్వహించే గ్రామంలోనో లేదా, పక్క గ్రామంలో సర్వే బాధ్యతలు కేటాయిస్తే ఇబ్బందేమీ ఉండదన్నారు. పని చేసే పాఠశాలలకు దూరంగా సర్వే నిర్వహించాల్సిన గ్రామాలు కేటాయించిన ఉపాధ్యాయులకు దగ్గరలో కేటాయించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

సంగీతమే జీవనయానం



కావ్య, కవిత్వ, నాట్యకళ రంగాల్లో దిట్ట ● నందినాటక ప్రదర్శనల్లోనూ అగ్రస్థానం

- 49 ఏళ్లుగా వాటితోనే ప్రయాణం
- సుమారు 2వేల మందికి పైగా శిష్యులు
- వరకవుల నరసింహరాజు ప్రస్థానంపై ప్రత్యేక కథనం

పరిగి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల ఆస్థానంలో సీతారామరాజు భూపాల్ అనే రాజు దగ్గర అదే తాలూకకు చెందిన చిన్న ఆముదాలపాడు గ్రామానికి చెందిన వీరభద్రరాజు, సుగుణమ్మలు పనిచేసేవారు. వారికి ఎనిమిది మంది సంతానం. ఐదుగురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు. వారిలో వరకవుల నరసింహరాజు నాలుగో సంతానం. తండ్రి వీరభద్రరాజు దగ్గర వీణా వాయిస్తుండేవాడు. వీరికి ఎలాంటి ఆస్తులు లేకపోయినప్పటికీ రాజులు ఇచ్చే కొద్ది గొప్పో పోషణతోనే జీవనం సాగించేవారు. ఆ సమయంలో నరసింహరాజు స్వగ్రామాన్ని వదిలి బయటకు వచ్చి అనేక పల్లెలను తిరుగుతూ హరికథలు, బుర్రకథలు, నాటకాలు చెబుతూ వచ్చాడు. 1975 నుంచి ఇప్పటి వరకు 49 ఏళ్లగా సంగీతం, నాట్యకళ, కవిత్వం రంగాల్లోనే జీవితాన్ని గడుపుతున్నాడు. నరసింహరాజు 18 ఏళ్ల వయస్సు నుంచి నాటకాలతో పాటు, ఇతర రచనలు చేయడం మొదలు పెట్టాడు. ఆయన అనేక గ్రామాలు తిరుగుతూ పాలమూరు జిల్లాలో స్థిరపడ్డారు. అక్కడి నుంచి పరిగి, వికారాబాద్, షాద్‌నగర్ ప్రాంతాల్లో 30 ఏళ్లపాటు సంగీతం, నాట్యకళలను అనేక మంది శిష్యులకు నేర్పించారు. ప్రస్తుతం పరిగితో పాటు, పరిగి మండలం లక్ష్మీదేవిపల్లి, రాఘవాపూర్‌లలో సంగీతం, నాట్యకళలను శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం నరసింహరాజుకు వికారాబాద్, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, పాలమూరు, గద్వాల జిల్లాలో వేలమంది శిష్యులు ఉన్నారు.

నాటకాలతో ప్రజల్లో మార్పు

ఆయన రచించిన భక్తపుండరీకం తల్లిదండ్రుల పట్ల ఉండాల్సిన గౌరవ మర్యాదలు ఏ విధంగా ఉండాలో తెలియజెప్పేది. ఈ నాటకం వల్ల నేటి యువత తల్లిదండ్రులను హీనంగా చూడటమే కాక సరైన పోషణ, గౌరవం అందించడం లేదని, ఈ నాటక ప్రదర్శన ద్వారా తల్లిదండ్రులే మొదటి దేవతలని, వారిని పూజిస్తేనే సర్వదేవతల ఆశీర్వచనం ఉంటుందని తెలియజెప్పారు. ఈ కథను అనేక చోట్ల ప్రదర్శన ఇచ్చి ప్రజల్లో చైతన్యం తీసుకరావడానికి కృషి చేశారు.

రచనలు.. నాటకాలు

నరసింహరాజు 'శ్రీజనత సేవా సమితిని' ఏర్పాటు చేసి దానిద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వివేకానంద, భువన విజయం, శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర, ఏకాదశి మహత్యం, శివపార్వతుల కల్యాణం, కాళీ నిగ్రహం, మహాయోగి దయానంద, మహాకవి కాళిదాసు, విప్రనారాయణ, శ్రీఅన్నమాచార్య, భద్రాది రామదాసు చరితం, శ్రీరాకమచర్ల వెంకటదాసు చరితం, శ్రీకృష్ణార్జున విలాసం, స్నేహసుధ, కరుణాభారతి, సుప్తభారతి, మారుతీ శతకం, సాయిశతకం, జర్ర ఇనుకోంద్రీ మా నాయనా తదితర రచనలు చేశారు. వీటితో పాటు అనేక పద్యాలు కూడా రచించారు. రామాంజనేయ యుద్ధం, శ్రీకృష్ణ రాయబారం, గయోపాఖ్యానం, సత్యహరిశ్చంద్ర, చింతామని, తులాభారం, బాలనాగమ్మ, కురుక్షేత్రం వంటి నాటకాలతో పాటు ఇతర 50 నాటకాలు ఆడించాడు. మహబూబ్‌నగర్, కొల్లాపూర్, గద్వాల్, వనపర్తి, నారాయణపేట, షాద్‌నగర్, కర్నూల్, విజయవాడ, వరంగల్, తిరుమల, తిరుపతి, హైదరాబాద్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనూ ప్రదర్శించారు. నంది నాటకాల్లో విజయవాడ, నంద్యాల, తిరుపతిలో రమణాచారి కార్యనిర్వాహక అధికారిగా పనిచేసిన కాలంలో నరసింహరాజు గురించి తెలుసుకుని ప్రత్యేకంగా సంగీత తరగతులు ఇప్పించారు. అప్పట్లో నరసింహరాజు ప్రతిభను గుర్తించి రమణాచారి, నగదు పురస్కారంతో పాటు, ఘనంగా సన్మానించారు.



తిరుపతిలో నంది నాటకోత్సవంలో సన్మానిస్తున్న కలెక్టర్

శిష్యుల సహాయంతోనే కుటుంబ పోషణ

శిష్యులకు సంగీతంతోపాటు, అనేక నాటకాలు నేర్పడం వల్ల వారికి తోసినంత ఆర్థిక సహాయం అందించేవారు. దాంతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. ఎన్ని నాటకాలు ప్రదర్శించినా ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ప్రోత్సాహం అందించలేదు. దీంతో పూట గడవడం కష్టంగా మారింది. శిష్యుల సహకారంతో సంగీతమే జీవితంగా ముందుకు సాగుతున్నా. - వరకవుల నరసింహరాజు

తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలి

వికారాబాద్ అదనపు కలెక్టర్ సుధీర్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఉపాధ్యాయులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎన్యుమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను సూచించారు. ఇంటి యజమాని తెలిపిన వివరాలను మాత్రమే తీసుకోవాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలు సజావుగా నిర్వహించాలి

గ్రూప్-3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నవంబర్ 17, 18 తేదీల్లో పరీక్షలు నిర్వహించేందుకు 31 కేంద్రాలను గుర్తించారన్నారు. వికారాబాద్‌లో 20, తాండూరులో 11 పరీక్ష కేంద్రాలలో మొత్తం 10,196 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్ష పత్రాలను తీసుకెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్టు ఏర్పాట్లును చూసుకోవాలని సూచించారు. సమావేశ అనంతరం జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయంలోని పరీక్ష పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమును అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేంద్రకుమార్, అసిస్టెంట్ రీజినల్ కోఆర్డినేటర్లు అరవిందర్‌రెడ్డి, సుధీర్, కలెక్టరేట్ ఏఓ ఫరీనాఖాతున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో గురుకుల కళాశాల

మరుగుదొడ్లు లేక విద్యార్థుల నానా అవస్థలు

కీసర, నవంబరు3(ఆంధ్రజ్యోతి): కీసర మహాత్మాజ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. విద్యార్థినులకు సరైన వసతులు లేక నానా ఇవస్థలు పడుతున్నారు. కీసర పట్టణ కేంద్రంలో మేడ్చల్, హైదరాబాద్‌కు చెందిన మహిళ డిగ్రీ కళాశాలను మూడేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. కాగా, మొదటి రెండు సంవత్సరాల్లో 756 మంది విద్యార్థినులు ఉన్నారు. వారికి కేవలం 30 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నవి. కాగా, మూడు సంవత్సరాల విద్యార్థినుల కోసం అదనపు భవనాలు నిర్మిస్తున్నారు. అందరికీ మరుగుదొడ్లు సరిపడక ప్రధానోపాధ్యాయురాలు చొరవ తీసుకొని పక్కనే ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలోకి విద్యార్థినులను పంపించేంది. ఆగస్టు నెలలో మళ్లీ మొదటి సంవత్సరం విద్యార్థినుల అడ్మిషన్లు జరగడంతో విద్యార్థుల సమస్య మరింత పెరిగింది. దీంతో ప్రస్తుతం 840 మంది విద్యార్థినులకు 30 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. కాగా, భవనంపై రెండు ఫ్లోర్‌లో మరో 46 మరుగుదొడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. గత నెలలో దసరా, దీపావళి సెలవులు రావడంతో కార్మికులు సెలవులపై వెళ్లడంతో నిర్మాణం పనుల్లో ఆలస్యం జరుగుతుందన్నారు. త్వరలోనే అవి విద్యార్థినులకు అందుబాటులోకి వస్తాయని ఆమె తెలిపారు. విద్యార్థినుల సమస్యలు త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రధానోపాధ్యాయురాలు వనజాత 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.



నిర్మాణంలో మరుగుదొడ్లు

పత్తిని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు, నవంబరు4(ఆంధ్రజ్యోతి): రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఆమనగల్లు మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. తలకొండపల్లి మండల కేంద్రం, పోలెపల్లి గేటు, ఆకుతోటపల్లి గేటు వద్ద పత్తి మిల్లులో సోమవారం సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. పత్తి క్వింటాల్‌కు రూ.7,521 ప్రభుత్వం ధర ప్రకటించిందన్నారు. 8 శాతం తేమ ఉన్నప్పుడే మద్దతు ధర వస్తుందన్నారు. రైతులు తమ పత్తిని తేమ శాతం తక్కువగా ఉండేలా ఆరబెట్టి కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి, సీపీవో లక్ష్మణ్, సీఈవో ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ సూపర్ వైజర్ రాజేశ్వరి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సంజీవ రెడ్డి, వంశీ, రామకృష్ణ, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్‌కు సర్టిఫికెట్‌ను అందిస్తున్న అధికారులు

కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో సర్టిఫికెట్

కొడంగల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో సర్టిఫికేషన్ లభించిందని ప్రిన్సిపాల్ రఫియాఖానమ్ తెలిపారు. ఐఎస్‌వో 9001-క్వాలిటీ, 14001-గ్రీన్, 50001-ఎనర్జి అంశాల్లో ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. ఇందుకు సోమవారం సంబంధిత అధికారులు శివయ్య తదితరులు అభినందించారు. గత సంవత్సరం 2023 ఫిబ్రవరిలో న్యాక్ గుర్తింపు దక్కగా ఈ సంవత్సరం ఐఎస్‌వో గుర్తింపు రావడంతో విద్యార్థుల విద్యాభివృద్ధితో ఉన్నత శిఖరాలకు చేర్చడమే లక్ష్యంగా పని చేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాంబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



మాడ్గుల, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మాడ్గులలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పంచాయతీ కార్మికులు నిర్వహించారు. సంఘం జెండాను వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. తమ సంఘం ఆధ్వర్యంలో 8గంటల పనిదినాలను కనీస వేతనం కోసం పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సయ్యద్ సరీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, మండల నాయకులు అజీముద్దీన్, బద్యానాయక్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం

ఆమనగల్లు మార్కెట్ ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



మార్కెట్ యార్డ్ ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ మార్కెట్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ అనురాధపత్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులతో కలిసి ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. కొనుగోళ్లు జరుగక వారం రోజులుగా మార్కెట్‌లో నిరీక్షిస్తున్నామని రైతులు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులతో వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. పత్తి పంటకు రూ. 10 వేలు మద్దతు ధర ప్రకటించాలని పత్యానాయక్, అనురాధ లు డిమాండ్ చేశారు. దళారులు క్వింటాల్ పత్తి రూ. 5,500 కే కొనుగోలు చేసి రైతులను నట్టేటా ముంచుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మద్దతు ధర లభించక, కొనుగోళ్లు జరుగక, రైతుబంధు సాయం అందక, రుణమాఫీ జరుగక రైతులు గోస తీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు

గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలి

తలకొండపల్లి, నవంబరు (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామస్తులు పోరాటం ఉధృతం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో గ్రామంలో నిత్యం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. వెంకట్రావుపేట, గౌరిపల్లి, ఖానాపూర్, చౌదర్‌పల్లి, బల్సులపల్లి తండా, మెదక్‌పల్లి, వీరన్నపల్లి, కేపీ తండాలను కలిపి గట్టిప్పలపల్లిని మండల కేం ద్రంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారంతో నాలుగో రోజుకు చేరాయి. దీక్షలో జేఏసీ నాయకులు ఇస్లావత్ లక్యానాయక్, మెగావత్ చంద్రు నాయక్, మొకురాల నర్సింహగౌడ్, దుబ్బ నాగయ్య, బీ. రామయ్య, నర్సింహులు , బాలయ్య, షరీఫ్, మాణిక్యరెడ్డి దీక్షలో కూర్చున్నారు. జేఏసీ దీక్షలకు పలు పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించారు. గట్టిప్పలపల్లి ని మండల కేంద్రంగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామని జేఏసీ నాయుకలు పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ శరత్‌చంద్ర, నాయకులు అనిల్, అంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకూ క్రీడలు దోహదం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఐపీఎస్ నర్మద, ఎన్టీఆర్ విద్యాసంస్థల డీన్ రామారావు

మొయినాబాద్ రూరల్, నవంబరు4(ఆంధ్రజ్యోతి): కరాటే, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడలు ఆడటం వలన శరీరదారుఢ్యం పెరుగుతుందని అలాగే మరికొన్ని క్రీడలు ఆత్మరణకు ఉపయోగపడతాయని తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్, ఐపీఎస్ అధికారి నర్మద అన్నారు. మండల పరిధిలోని ఎన్టీఆర్ విద్యాసంస్థలో మూడు రోజుల పాటు జిల్లా స్థాయిలో జరిగే స్పోర్ట్స్‌మీట్, సంస్కృతిక పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి క్రీడాపోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటలపోటీలు విద్యార్థులు ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడుతాయని డీన్ రామారావు, డైరెక్టర్ వెంకటేశ్వరావు అన్నారు. ఈ పోటీల్లో దాదాపు 22 పాఠశాలల నుంచి 112 జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌జే.రెడ్డి, ఏవో సురేశ్, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొన్నారు. అధ్యాపకులు ఇతర పాఠశాలలకు చెందిన విద్యార్థులు, సిబ్బంది తదితరులున్నారు.

సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

దోమ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): బీజేపీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప అన్నారు. సోమవారం దోమ మండలంలోని మోత్కూర్, దాదాపూర్ గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా ఇన్‌చార్జి భాను ప్రకాశ్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ విజయ్‌కుమార్, దోమ మండల అధ్యక్షుడు అనంతయ్య, బాల్‌రాజ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



ఆలయ్, బలయ్‌లో పూర్వ విద్యార్థులు

పరిగి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): పరిగి జెడ్పీహెచ్ఎస్ 1995-96 పదోతరగతి, 996-98 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సుమారు 29 ఏళ్ల తర్వాత ఒక చోట కలుసుకున్నారు. పరిగి శివారులోని మీర్‌బాయ్స్ ఫాంహౌజ్‌లో సోమవారం ఆలయ్‌బలయ్ జరుపుకున్నారు. ఆట, పాటలతో పాతమిత్రులు ఆడిపాడారు. కార్యక్రమానికి మర్పల్లి కళశాల ప్రిన్సిపాల్ పండరినాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వవిద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్పవిషయమన్నారు.

మక్తలో ఘనంగా సదర్ ఉత్సవం



మాట్లాడుతున్న ఎంపీ ఈటల

ఘట్‌కేసర్, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): మానవ మనుగడ ప్రకృతిలోని పశుపక్షాదులతో ముడిపడి ఉన్నదని మాల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం రాత్రి ఘట్‌కేసర్ మండల పరిధిలోని మక్త గ్రామంలో జరిగిన సదర్ వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సదర్ పండుగకు యాదవులకు ఉన్న సంబంధం వీడదీయలేనిదన్నారు. అనంతరం ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ చరిత్ర మరిచిన వీరవనిత సంగెం లక్ష్మీబాయి అన్నారు. ఆమె చరిత్రను నేటి తరానికి తెలియజేయడానికి ఘట్‌కేసర్ ప్రాంతంలో విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. దీంతో ఎంపీ ఈటల స్పందిస్తూ విగ్రహ ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఇంజనీరింగ్ విద్య కలేనా?

(5వ పేజీ తరువాయి)

వారెవరూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుపై దృష్టి సారించకపోవడం గమనార్హం. కనీసం తమ జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల కావాలని వారు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లిన సందర్భాలు కూడా లేకపోవడం శోచనీయం.

వికారాబాద్‌కు దక్కని చోటు..

వికారాబాద్ శివారుప్రాంతంలో కొంపల్లి వద్ద ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కొనసాగుతోంది. ఈకళాశాలలో ఈసీఈ, ఈఈఈ మూడేళ్ల డిప్లొమా కోర్సులు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పది పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజినీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించినా వాటిలో వికారాబాద్‌కు చోటు దక్కలేదు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే నారాయణపేట జిల్లా, కోస్గిలో పాలిటెక్నిక్ కళాశాలను ఇంజినీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. వికారాబాద్‌లో కొనసాగుతున్న పాలిటెక్నిక్ కళాశాలకు అన్ని వసతులతో స్వంత భవనం ఉంది. బాలుర కోసం హాస్టల్ భవనం కూడా ఉంది. కాగా, వికారాబాద్ నుంచి మూడు కిలోమీటర్ల దూరంలోనే పాలిటెక్నిక్ కళాశాల ఉన్నా... రవాణా సదుపాయం కొరవడింది. ఈ మార్గంలో ఆటోలు కూడా సక్రమంగా అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. వికారాబాద్ పట్టణం నుంచి మెరుగైన రవాణా సదుపాయం ఉండే మేకలగండి ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని అప్పట్లో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చినా... అప్పటి పాలకులు కొంపల్లి శివారులోనే ఏర్పాటు చేసేందుకు మొగ్గు చూపిన విషయం తెలిసిందే.

ఆ ఇద్దరూ చొరవ తీసుకుంటేనే..

రాష్ట్రంలో కీలక పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలు వికారాబాద్ జిల్లా నుంచే కొనసాగుతున్నారు. కొడంగల్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వికారాబాద్ నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పరంగా పలుచోట్ల ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసినా.. వాటిలో వికారాబాద్ జిల్లాకు చోటు దక్కలేదు. ఓ జిల్లాలో ప్రభుత్వ పరంగా కొత్తగా విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలన్నా, ఆసుపత్రుల నిర్మాణం జరగాలన్నా, ఇతర కొత్త ప్రాజెక్టులు రావాలన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే బాధ్యత జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలపైనే ఉన్నా... ఇంత వరకు ఆ దిశగా ప్రయత్నాలు జరగడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉన్నా.. ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత జిల్లా ప్రజాప్రతినిధులపై ఉందనేది అందరికీ తెలిసిందే. జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు సీఎం, అసెంబ్లీ స్పీకర్ చొరవ తీసుకోవాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పాలిటెక్నిక్ కళాశాలతో ముడిపెట్టకుండా.. ప్రత్యేకంగా ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

తాండూరు రోడ్లకు మహర్దశ



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

తాండూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): తాండూరు రోడ్లకు మహర్దశ పట్టనుంది. దశాబ్దకాలంగా నిధులు మంజూరుకాక అధ్వానంగా మారిన, అసంపూర్తిగా వదిలేసిన రోడ్ల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. రోడ్లు భవనాల శాఖ సాంకేతికంగా మంజూరు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అధికారులు టెండర్ల ప్రక్రియను చేపట్టారు. రోడ్లవిస్తరణ, మరమ్మతులకు నిధులు మంజూరు చేసేందుకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి 10నెలలుగా చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయి.

రోడ్ల అభివృద్ధికి రూ. 166 కోట్లు

సింగిల్‌రోడ్లుగా ఉన్న మూడు రోడ్లు డబుల్ రోడ్లుగా మారనున్నాయి. తాండూరు-వికారాబాద్ 39 కిలో మీటర్ల మేర సింగిల్ రహదారిని శాశ్వత ప్రతిపాదికన చేపట్టేందుకు రూ.100కోట్లు, బషీరాబాద్ - కరన్‌కోట్ 12కి.మీల రోడ్డు డబుల్ రోడ్డుగా మార్చేందుకు రూ.30కోట్లు, మహబూబ్‌నగర్-చించోళి జాతీయ రహదారిలో భాగంగా తాండూరు పట్టణంలో 4కి.మీ డబుల్‌లైన్, ఫోర్‌లైన్ రోడ్డు విస్తరణ మైనర్ బ్రిడ్జి నిర్మాణం పనులకు రూ.30కోట్లను మంజూరు చేసింది. 55కి.మీల మేర సింగిల్ రోడ్లను డబుల్‌రోడ్లుగా మారనున్నాయి. అన్నాసాగర్ రోడ్డు రూ.కోటీ 64లక్షలు మంజూరయ్యాయి.

క్రైం కార్నర్

ఒంటిపై పెట్రోల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్య

కులకచర్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఒంటిపై పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కులకచర్ల మండలంలో జరిగింది. ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కులకచర్లకు చెందిన కొమ్ము విష్ణు(43) తన తల్లితో ఘర్షణ పడుతున్న క్రమంలో సోదరులు మల్లేశ్, మదరయ్యలు విష్ణుతో గొడపడ్డారు. ఈక్రమంలో విష్ణు సోమవారం సాయంత్రం ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు కులకచర్ల ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో మహబూబ్‌నగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విష్ణు మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని భార్య లక్ష్మి కులకచర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రేమ వివాహానికి ఒప్పుకోలేదని తల్లిపై దాడి

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రేమ వివాహానికి ఒప్పుకోలేదని కన్నతల్లిపై దాడిచేసి గాయపరిచిన తనయుడిపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదుచేశారు. పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఘట్‌కేసర్, బాలాజీనగర్‌కు చెందిన మేదరి నాగమణి భర్త గతంలోనే మృతిచెందగా ఆమెకు శివ, సాయికిరణ్ ఇద్దరు కొడుకులున్నారు. చిన్న కొడుకు సాయికిరణ్ ఓఅమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని తల్లికి చెప్పాడు. అయితే ఆమె ప్రేమ వివాహాన్ని నిరాకరించింది. ప్రేమ పెళ్లికి తల్లి ఒప్పుకోలేదని మనస్సులో పెట్టుకున్న సాయికిరణ్ సోమవారం మద్యంమత్తులో ఆమెపై రాయితో దాడిచేసి, చేతులతో కొట్టాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యాచకుడి మృతదేహం లభ్యం

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): భిక్షాటన చేస్తూ ఓ యాచకుడు మృతిచెందాడు. ఈ ఘటన ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ పరుశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఘట్‌కేసర్ పట్టణం, మహంకాళి ఆలయం సమీపంలో సుమారు 35-40 వయసు గల యాచకుడు మృతిచెందిన విషయాన్ని స్థానికులు పోలీసులు తెలిపారు. దీంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహం వద్ద పరిశీలించినా ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే ఘట్‌కేసర్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

పేకాట స్థావరాలపై దాడులు

వికారాబాద్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేపట్టి కేసులు నమోదు చేశారని వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం తొమ్మిది పేకాట కేసులు నమోదు చేసి 78 మందిని అదుపులోకి తీసుకుని రూ.1,98,789ల నగదు, 55 సెల్‌ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. వికారాబాద్‌లో రెండు స్థావరాలపై దాడులు చేసి 18 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు రూ 19,530నగదును, 9సెల్‌ఫోన్‌లను సీజ్ చేశామన్నారు. చెంగోముల్‌లోని బాకాపూర్‌లో ఆరుగురిని అదుపులోకి తీసుకుని రూ.10,540నగదు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోగా, కొడంగల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి, కొండగల్, కస్తూరిపల్లి గ్రామాల్లో దాడులు చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారినుండి రూ.31,800 నగదు, 19 ఫోన్లలు సీజ్ చేశారు. దౌల్తాబాద్‌లో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారినుంచి రూ.13930 నగదు, ఐదు ఫోన్లు సీజ్ చేశారు. బొంరాస్‌పేట్‌లో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని రూ14,670నగదు, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తాండూర్ పీఎస్ పరిధిలోని తాండూర్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని రూ.80,270 నగదు, ఏడు సెల్‌ఫోన్లను సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా వికారాబాద్ లోని బీజేఆర్ చౌరస్తాలో గంజాయి తరలిస్తున్న నిందితున్ని టాస్క్ ఫోర్స్ బృందం అదుపులోకి తీసుకుని 500 గ్రాముల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు.

పేకాడుతున్న ఏడుగురి అరెస్ట్

తాండూరు: తాండూరు పట్టణంలో పేకాట స్థావరంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.80వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని నెహ్రూ గంజ్ పరిధిలో ఆదివారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి తాండూరు పోలీసులకు అప్పగించారు.

కులగణనను పకడ్బందీగా చేపట్టాలి



పరిగి: మాట్లాడుతున్న డీఆర్‌డీవో శ్రీనివాస్



కొడంగల్: సర్వేపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

పరిగి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో కులగణనను పకడ్బందీగా చేపట్టాలని డీఆర్‌డీవో శ్రీనివాస్ అన్నారు. పరిగి మండల పరిషత్‌లో సోమవారంబీసీ గణనపై సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల గణన చేసేందుకు ముందుగా అన్ని వివరాల నమోదుపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గణన కోసం ఇచ్చే ఫార్మాట్‌లో తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కులగణను పూర్తయిన తర్వాత ఆ ఇంటికి స్టిక్కర్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌రావు, ఎంపీడీవో ఎంఏ కరీం, మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్: స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ ఎన్యూమరేటర్‌లకు కులగణన సర్వేపై అవగాహన కల్పించారు. ఈ నెల 5న ప్రతీ ఇంటికి డోర్ స్టిక్కర్లు వేయాలని, 6 నుంచి సర్వే ప్రక్రియ నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

తాండూరు రూరల్: ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి ఎంఏ సత్తార్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం ఉపాధ్యాయులకు ఇంటింటి సర్వే శిక్షణ ఇచ్చారు. సర్వేలో మొత్తం 75 ప్రశ్నలు ఉంటాయని, వీటి నుంచి సమాచారం సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంఈవో వెంకటయ్యగౌడ్, ఎస్‌వో శ్రీనివాస్, ఏఎంపీ ఆనంద్, ఉపాధ్యాయులు నాగప్ప, జైపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, కృష్ణప్ప, ఆనంద్‌రావు, పురుషోత్తం రెడ్డి, లాలప్ప, బాలకృష్ణ పాల్గొన్నారు.

మర్పల్లి: వ్యక్తిగత వివరాలను సేకరించకుండా యజమాని అందించిన వివరాలను సేకరించాలని ఎంపీడీవో రాజమల్లయ్య అన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కుల గణన శిక్షణ శిబిరానికి ఎన్యూమరేటర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్వే కోసం మండలంలో 80 మంది ఎన్యూమరేటర్‌లు, పది మంది వీఏవోలు నియమించినట్లు తెలిపారు.

శామీర్‌పేట: ఎన్యుమరేటర్లు బాధ్యతగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వర్తించి నివేదికలను అందజేయాలని కమిషనర్ వెంకటగోపాల్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సోమవారం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో ఎన్యుమరేటర్లకు, బ్లాక్ సూపర్‌వైజర్లకు అవగాహన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపగణాంక అధికారి బాలమణి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పత్తిని సీసీఐ కేంద్రాల్లోనే విక్రయించాలి

● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



పూడూరు: పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పరిగి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పత్తిని సీసీఐ కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి సూచించారు. మండలంలోని రంగంపల్లిలో గల కాటన్‌మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎంవో సారంగపాణి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్, కె.హణ్మంత్‌ముదిరాజ్, బి.పరశురాంరెడ్డి, కృష్ణ, ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు.

పూడూరు: ప్రభుత్వ నిబంధనల మేరకే రైతుల నుంచి పత్తికొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మండల కేంద్రంతోపాటు సోమన్‌గుర్తి, రాకంచర్ల, పూడూరు, కండ్లపల్లిలో సోమవారం ధరణి మిల్లు పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.

సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

ధారూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ధారూరు సహకార సంఘ పరిధిలో రైతుల అవసరాల నిమిత్తం నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని ధారూరు పీఏసీఎస్ చైర్మన్ వై.సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలిపారు. సంఘం కార్యాలయంలో సోమవారంఏర్పాటు చేసిన సంఘం అత్యవసర కార్యవర్గ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సహకార సంఘాల పునర్‌వ్యవస్థీకరించి రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు వీలుగా సంఘం పరిధిలోని నాగారం, తరిగోపుల, కుక్కింద, గురుదోట్ల, కేరెల్లి, నాగసముందర్, గోదంగూడ గ్రామాల్లో కొత్తగా సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం సీఈవో నర్సింహులు, డైరెక్టర్లు సుధాకర్‌గౌడ్, శివకుమార్, టి.గోపాల్ రెడ్డి, తల్యానాయక్ పాల్గొన్నారు.

సమీకృత గురుకులాల నిర్మాణ పనులు షురూ

కొడంగల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న సమీకృత గురుకులాల నిర్మాణ పనులు కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ శివారులో సోమవారం ప్రారంభమయ్యాయి. పునాది గట్టిగా ఉండాలనే ఉద్దేశంతో మట్టి నమూనాలను సేకరించారు. మట్టి నమూనాలను పరీక్షించే ప్రముఖ కంపెనీ జియో (జీఈవో) హైదరాబాద్‌కు చెందిన సూపర్‌వైజర్ సురేశ్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈవో

తాండూరు రూరల్, నవంబరు 4: మండలంలోని జినగుర్తి, గుండ్లమడుతు తండా, మైసమ్మ గడ్డ తండా, జినగుర్తి తండా, ఉదండాపూర్, కోటబాస్పల్లి, తదితర పాఠశాలను మండల విద్యాధికారి వెంకటయ్య పరిశీలించారు. సోమవారం ఆయా పాఠశాలలను సందర్శించి వివరాలను సేకరించారు. ఆయన వెంట హెచ్ఎం నాగప్ప, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వికారాబాద్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం వికారాబాద్ జిల్లా విద్యుత్ కార్మికులు హెచ్ 82 సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయంలో డీఈ టెక్నికల్ సూర్యనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రతీ సబ్‌స్టేషన్‌లో ఇద్దరు ఉన్న దగ్గర వెంటనే మూడవ ఆపరేటర్ నియమించాలని పోల్ టు పోల్ ఆర్టిజన్స్ కార్మికుల పని భారం తగ్గించాలని వారు కోరారు. జిల్లాలో ఉన్న సబ్ స్టేషన్స్ అన్నింటిని మరమతులు చేయాలన్నారు. లైట్లు, నీటి సదుపాయాలు కల్పించాలని కోరారు.

రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



తాండూరు: కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



బొంరాస్‌పేట్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాజేశ్‌రెడ్డి

తాండూరు రూరల్, నవంబరు 4: రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. తాండూరు మండలానికి సంబంధించిన కొనుగోలు కేంద్రాన్ని పట్టణ పరిధిలోని డీసీఎంఎస్ గోదాంలో కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, రవిగౌడ్, బాల్‌రెడ్డి, వెంకట్ రమణారెడ్డి పాల్గొన్నారు.

యాలాల: రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని రాస్నం, పగిడ్యాల్, బెన్నూరు గ్రామాల్లో సోమవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పురుషోత్తంరావు, సిద్రాల శ్రీనివాస్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దేముల్: రైతుల వద్ద నుంచి నిర్ణీత తూకానికి మించి అధికంగా ధాన్యం తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించారు. మంబాపూర్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మారెపల్లి సమీపంలోని రెండు పత్తిమిల్లులలో సీసీఐ ద్వారా పత్తికొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, ఏఎంసీ చైర్మన్ అంజయ్య, నారాయణరెడ్డి, మహిపాల్‌రెడ్డి, మల్లేశం, శోభారాణి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

బొంరాస్‌పేట్: రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్: మండలంలోని అప్పాయిపల్లి గ్రామ రైతువేదికలో ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాన్ని కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ, ఏపీఎం వెంకన్న పాల్గొన్నారు.

దౌల్తాబాద్: మండలంలోని చెల్లాపూర్, యాంకి గ్రామాల్లో సోమవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. అదే విధంగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇమ్దాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించనున్నట్లు ఏపీయం సాయన్న తెలిపారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని విస్మయం

ధారూరు: ధారూరులో వరికొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంపై ధారూరు పీఏసీఎస్ పాలకవర్గం విస్మయం వ్యక్తం చేస్తూ అధికారుల తీరును తప్పుపట్టింది. జిల్లా అధికారులు ఎందుకు ఏర్పాటు చేయలేదో అర్థం కావడంలేదని, ప్రతీసారి ధారూరులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులను అడుక్కోవాల్సిన పరిస్థితి వస్తోందని పీఏసీఎస్ చైర్మన్ వై.సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్లు సోమవారం అసహనం వ్యక్తంచేశారు. ధారూరు క్లస్టర్ పరిధిలో సాగుచేసిన ధాన్యాన్ని రైతులు ఎక్కడ విక్రయించుకోవాలని ప్రశ్నించారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షలు చేపట్టారు. సాయంత్రం ఉపవాసదీక్షలు విరమించారు. అవుషాపూర్, అంకుశాపూర్, ఎదులాబాద్, కొర్రెముల, ప్రతాప్‌సింగారంల్లోని శివాలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. ఎదులాబాద్‌లోని శ్రీ భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

శామీర్‌పేట: శామీర్‌పేట మండలం, తూంకుంట మున్సిపల్‌లోని వివిధ శివాలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేటలోని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్ కుటుంబసభ్యులతో కలిసి ఆయన నివాసంలో శివుడికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్రనాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

యాచారంలో బీజేపీ సభ్యత్వ నమోదు

బంట్వారం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని యాచారంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు పాల్గొని మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కేంద్రంలో బీజేపీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దుకాణ సముదాయానికి వేలం

ఘట్‌కేసర్, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): పోచా రం మున్సిపాలిటీ పరిధిలోని గల మున్సిపాలిటీ దుకాణాలకు(షటర్లుకు) సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేలంలో ఇద్దరు పాల్గొన్నారు. వి.సుధాకర్ రూ.5,300లకు నెలకు అద్దె చెల్లించేందుకు పాడి షటర్‌ను దక్కించుకున్నాడు. చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ అర్బీకే కాలనీలో ఇంకా తొమ్మిది దుకాణాలు మిగిలి ఉన్నాయని వ్యాపారస్తులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు సాయిరెడ్డి, మహేష్, రవీందర్, నాయకులు శేఖర్, బాల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌కు బస్సు సర్వీస్ ప్రారంభం

దౌల్తాబాద్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): దౌల్తాబాద్ మండల కేంద్రం నుంచి కోస్గి మీదుగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి సోమవారం కాంగ్రెస్ నాయకులు బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు.

దుద్యాల మండల కేంద్రానికి బస్సు సౌకర్యం

బొంరాస్‌పేట్: దుద్యాల మండల కేంద్రానికి బస్సును పునరుద్ధరించారు. గతంలో ఉమ్మడి బొంరాస్‌పేట్ మండలంలో కొనసాగుతున్న సమయంలో దుద్యాల మీదుగా కోస్గి వరకు బస్సు నడిచేది. ఈ బస్సు రద్దు కావడంతో విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. సోమవారం బస్సుకు నాయకులు శేఖర్, మెరుగు వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఖాజమీయ తదితరులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం గౌడ్, ఎల్లప్ప, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

ధారూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోమిన్‌కుర్దు గ్రామానికి చెందిన రత్నమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ప్రభుత్వం రూ.1.25లక్షల ఎల్‌వోసీని మంజూరు చేసింది. ఈ ఎల్‌వోసీని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మాన్‌సింగ్ ఆమె కుటుంబసభ్యులకు అందజేశారు. కాగా నాగసమందర్ శివారులోని పత్తి మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ధారూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయభాస్కర్‌రెడ్డి, అశోక్ ముదిరాజ్‌లు, రాము, యాదగిరి, బాలకృష్ణ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం

వికారాబాద్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దామని మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజులరమేష్ యువతకు పిలుపునిచ్చారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో సోమవారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నివారణపై వన్డే వర్క్‌షాప్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

దోమ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను అందించాలని రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపు మేరకు మాజీ సర్పంచులు నిరసన తెలిపారు. హైదరాబాద్‌లో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం దోమ మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ సర్పంచులు కృష్ణ, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్: తాండూరు నియోజకవర్గంలో సోమవారం మాజీ సర్పంచ్‌లు ఆందోళనకు వెళ్లకుండా ఉండేందుకు పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కరన్‌కోట్ పోలీసు స్టేషన్‌లో గౌతాపూర్, మిట్టబాస్పల్లి, బెల్కటూర్, సంకిరెడ్డిపల్లి గ్రామాల మాజీ సర్పంచ్‌లు రాజప్పగౌడ్, నరేందర్‌రెడ్డి, మధు, సంకిరెడ్డిపల్లి, అమృత్‌రెడ్డి, కరన్‌కోట్ మాజీ ఉపసర్పంచ్ హేమంత్‌కుమార్ తదితర గ్రామాల మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

అరెస్టులను ఖండిస్తున్నాం: మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్: మాజీ సర్పంచుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడాది కాలంగా అడిగిన పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని, పెండింగ్ బిల్లులని వెంటనే విడుదల చేయాలని శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు.

ఉత్సవాలకు ఆహ్వానం

వికారాబాద్, నవంబరు 4: అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో జరగబోయే జాతర ఉత్సవాలకు మునిసిపల్ చైర్‌పర్సన్ మంజులరమేష్‌కు సోమవారం ఆలయ చైర్మన్ పద్మనాభం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్ ఉన్నారు.

నేడు బొంరాస్‌పేట్‌లో తిరుపతిరెడ్డి పర్యటన

బొంరాస్‌పేట్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి మంగళవారం బొంరాస్‌పేట్ మండలంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ఏర్పుమళ్ల కాకరవాణి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.


మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పరిగి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పీఏసీఎస్ డైరెక్టర్, నయ్యద్‌పల్లి బీఆర్ఎస్ నాయకుడు దామోదర్‌రెడ్డిని సోమవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి పరామర్శించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 4 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎదులాబాద్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల హెచ్ఎం రాములు తెలిపారు. స్కూల్ గేమ్స్ అఫ్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లో జరిగిన అంతర్ జిల్లా క్రీడాపోటీల్లో ఎదులాబాద్ క్రీడాకారులు కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ లక్ష్మి క్రీడాకారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి చీఫ్‌విప్ పరామర్శ



పూల్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి

పెద్దేముల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పాషాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పూల్‌సింగ్ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి సోమవారం పాషాపూర్ గ్రామానికి వెళ్లి పూల్‌సింగ్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనవెంట పి.లక్ష్మారెడ్డి,ప్రకాశం, బల్వంత్‌రెడ్డి, యాలటి శ్రీనివాస్, డీవై.నర్సింహులు, దుగ్గాపూర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు షీటీం అవగాహన

దోమ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టాపూర్ పాఠశాలలో పరిగి సబ్‌డివిజన్ షీటీం ఇన్‌చార్జి నర్సింహులు ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, డయల్ 100, 181, సీసీ కెమెరాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ క్రైమ్ నెంబరు 1930, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ కళాజాత బృందం ఇన్‌చార్జి అశోక్, పాఠశాల హెచ్ఎం లాల్యానాయక్, ఉపాధ్యాయులు, షీటీం సభ్యులు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.